RNI No Tel / 2012 /4241

ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..

# హైద్రాబాద్ ఎస్టేట్

తెలుగు దిన పత్రిక

THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

hyderabadestate.co.in

సంపుటి : 13 సంచిక : 303 | సోమవారం20 ఏప్రిల్ 2026 | ఎడిటర్ : బట్టు లక్ష్మీనారాయణ, | పేజీలు :6 వెల : రూ. 5.00

Hyderabad, Vijayawada, Vishakapatnam Tirupathi, Ananthapuram,Guntur,Nellor,Ongole,kadapa, Medak, Sangareddy, Siddipet, Nalagonda, Karimnagar,

## క్రమంగా కోలుకుంటున్నాను..

మీ అందరి ఆదరణకు కృతజ్ఞతలు: పవన్ కల్యాణ్

హైదరాబాద్‌లో శనివారం నాడు సర్జరీ చేయించుకున్న పవన్ కల్యాణ్

తన ఆరోగ్యం నిలకడగా ఉందని, క్రమంగా కోలుకుంటున్నానని వెల్లడి

సందేశాలు పంపిన రాజకీయ, సినీ ప్రముఖులకు పేరుపేరునా కృతజ్ఞతలు



## రంగులు మార్చడంలో నరేంద్ర మోదీజీ
# అభినవ ఊసరవెల్లి

-మహిళా బిల్లుపై ప్రధాని మోదీ రంగులు మారుస్తున్నారని షర్మిల విమర్శ

-రిజర్వేషన్ల అమలుకు డీలిమిటేషన్‌తో ముడిపెట్టడం కుట్రేనని ఆరోపణ

-చట్టాన్ని వెంటనే అమలు చేసి 543 స్థానాలకు వర్తింపజేయాలని డిమాండ్

-2029 లోపు కులగణన, శాస్త్రీయ పునర్విభజన పూర్తి చేయాలని సవాల్



మహిళా రిజర్వేషన్ బిల్లు విషయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభినవ ఊసరవెల్లిలా రంగులు మారుస్తున్నారని, 33 శాతం రిజర్వేషన్ల అమలుకు అసలు ద్రోహి ఆయనేనని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నారీశక్తి ముసుగులో డీలిమిటేషన్ బిల్లును తెరపైకి తెచ్చిన కపట సూత్రధారి మోదీ అని, ఇప్పుడు ప్రతిపక్షాలపై పెడబొబ్బలు పెడుతూ మొసలి కన్నీరు కారుస్తున్నారని ఆమె విమర్శించారు.సోషల్ మీడియాలో ఆమె స్పందిస్తూ.. “2023లో పార్లమెంట్ ఆమోదం పొందిన మహిళా రిజర్వేషన్ల చట్టాన్ని వెంటనే అమలు చేయకుండా

## పవన్ కల్యాణ్ గారూ... మీరు త్వరగా కోలుకోవాలి : జగన్

శస్త్రచికిత్స చేయించుకున్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

ఆయన త్వరగా కోలుకోవాలంటూ ఆకాంక్షించిన జగన్

సోషల్ మీడియా వేదికగా స్పందించిన మాజీ సీఎం

హైదరాబాద్‌లో పవన్‌కు విజయవంతంగా ముగిసిన సర్జరీ



## ఒప్పందానికి ఒప్పుకోకపోతే విధ్వంసమే..

ఇరాన్‌కు ట్రంప్ తీవ్ర హెచ్చరిక!



## అరుదైన వ్యాధుల చిన్నారుల కోసం
# ‘ప్రాజెక్ట్ పునర్విక‘ను ప్రకటించిన మంత్రి లోకేష్

కర్నూలు చిన్నారి పునర్వికకు రూ.16 కోట్ల ఇంజెక్షన్ ఇచ్చిన ఘటనతో స్ఫూర్తి

జన్యుపరమైన సమస్యలున్న పిల్లలందరికీ ఆర్థిక, వైద్య సహాయం అందించడమే లక్ష్యం

ప్రభుత్వ ఆధ్వర్యంలో సమగ్ర చికిత్స అందించేందుకు ఈ కొత్త చొరవ

అరుదైన జన్యుపరమైన వ్యాధులతో బాధపడుతున్న చిన్నారులకు, వారి కుటుంబాలకు అండగా నిలిచేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ‘ప్రాజెక్ట్ పునర్విక’ పేరుతో ఓ కొత్త కార్యక్రమాన్ని రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ప్రకటించారు. కర్నూలు జిల్లాకు చెందిన 11 నెలల చిన్నారి పునర్వికకు రూ.16 కోట్ల విలువైన ఇంజెక్షన్ అందించిన ఘటన స్ఫూర్తితో ఈ ప్రాజెక్టును ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. “నిన్న 11 నెలల చిన్నారి పునర్వికకు రూ.16 కోట్ల విలువైన ప్రాణరక్షక ఇంజెక్షన్ ఇస్తుండగా పక్కనే నిలబడ్డాను. నా జీవితంలో నేను అనుభవించిన అత్యంత భావోద్వేగ క్షణాల్లో అదొకటి. ఒక చిన్నారి, ఒక బలహీనమైన శరీరం.. కదలడానికి, పెరగడానికి, జీవించడానికి నిశ్శబ్దంగా పోరాటం చేస్తోంది.



# గవర్నర్‌తో సీఎం రేవంత్ రెడ్డి భేటీ

-గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాతో సీఎం రేవంత్ రెడ్డి భేటీవిద్యాసంస్థల్లో మాదకద్రవ్యాల నియంత్రణపై ప్రధాన చర్చ

-డ్రగ్స్ కట్టడికి పలు సూచనలు చేసిన గవర్నర్-గవర్నర్ సూచనలను పరిగణనలోకి తీసుకుంటామన్న సీఎం

-సమావేశంలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు, ఎంపీ వేం నరేందర్ రెడ్డి

తెలంగాణలో విద్యాసంస్థల్లో మాదకద్రవ్యాల (డ్రగ్స్) నియంత్రణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఈ అంశంపై చర్చించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాతో హైదరాబాద్ లోక్‌భవన్‌లో సమావేశమయ్యారు. ఈ భేటీలో డ్రగ్స్ కట్టడికి తీసుకోవాల్సిన చర్యలపై ప్రధానంగా చర్చించినట్లు ముఖ్యమంత్రి స్వయంగా వెల్లడించారు. ఈ సందర్భంగా గవర్నర్ పలు కీలక సూచనలు చేశారని, వాటిని ప్రభుత్వం తప్పకుండా పరిగణనలోకి తీసుకుంటుందని ఆయనకు హామీ ఇచ్చినట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. విద్యాసంస్థల్లో డ్రగ్స్ మహమ్మారిని అరికట్టేందుకు కఠినమైన చర్యలు చేపట్టే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తున్నట్లు ఈ సమావేశం స్పష్టం చేస్తోంది. ఈ కీలక సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు శ్రీధర్ బాబు, ఎంపీ వేం నరేందర్ రెడ్డి కూడా పాల్గొన్నారు. రాష్ట్రంలో యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని డ్రగ్స్ నియంత్రణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి.



# పవన్ కల్యాణ్ త్వరగా కోలుకోవాలి: కేటీఆర్

-ఏపీ డిప్యూటీ సీఎం పవన్ త్వరగా కోలుకోవాలని కేటీఆర్ ఆకాంక్ష

ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ త్వరగా కోలుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆకాంక్షించారు. అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరిన పవన్ కల్యాణ్‌కు శస్త్రచికిత్స జరిగిన నేపథ్యంలో కేటీఆర్ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పందించారు. గత కొంతకాలంగా ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్న పవన్ కల్యాణ్.. శుక్రవారం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తుండగా తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆయనను హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని అపోలో ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు ఆయనకు శస్త్రచికిత్స నిర్వహించారు. ఈ విషయం



తెలుసుకున్న కేటీఆర్.. “పవన్ కల్యాణ్ గారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాను. ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి ప్రజాక్షేత్రంలోకి రావాలని ఆశిస్తున్నాను“ అని తన ట్వీట్‌లో పేర్కొన్నారు.

RNI No Tel / 2012 /4241
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in
సోమవారం20 ఏప్రిల్ 2026

# క్రమంగా కోలుకుంటున్నాను..

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ తాను క్రమంగా కోలుకుంటున్నానని వెల్లడించారు. ఇటీవల హైదరాబాద్‌లోని అపోలో ఆసుపత్రిలో శనివారం నాడు శస్త్రచికిత్స విజయవంతంగా జరిగింది. పవన్ కల్యాణ్ కొంతకాలంగా సైనసైటిస్ సమస్యతో బాధపడుతున్నట్టు తెలుస్తోంది. సర్జరీ విజయవంతమైన నేపథ్యంలో తన ఆరోగ్యం త్వరగా కుదుటపడాలని ఆకాంక్షించిన కేంద్ర, రాష్ట్ర మంత్రులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, సినీ ప్రముఖులతో పాటు యావత్ ప్రజానీకానికి ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. పలువురు నేతల ట్వీట్లకు స్పందిస్తూ, తన ఆరోగ్యం నిలకడగా ఉందని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు.

పవన్ కల్యాణ్ ఆరోగ్య పరిస్థితిపై ఆయన సోదరుడు, మెగాస్టార్ చిరంజీవి ఎక్స్ వేదికగా స్పందించారు. "కల్యాణ్ బాబుకు వైద్య ప్రక్రియ విజయవంతంగా పూర్తయింది. ప్రస్తుతం ఆయన క్షేమంగా, నిలకడగా కోలుకుంటున్నారు. వైద్యుల సూచన మేరకు, సాధారణ కార్యకలాపాల్లోకి తిరిగి రావడానికి సుమారు వారం రోజులు పట్టవచ్చు. ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. మీ అందరి ప్రేమకు, ప్రార్థనలకు ధన్యవాదాలు" అని చిరంజీవి పేర్కొన్నారు. దీనికి పవన్ కల్యాణ్ స్పందిస్తూ, "ధన్యవాదాలు అన్నయ్య. మీ ప్రేమ, ఆశీస్సులు, నిరంతర సంరక్షణకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు. మీ మాటలు వెచ్చదనాన్ని, రక్షణను, బలాన్ని ఇస్తాయి. మీ ఆశీస్సులతో త్వరలోనే కోలుకుని తిరిగి ప్రజాసేవకు వస్తాను" అని బదులిచ్చారు. మరో సోదరుడు, జనసేన ఎమ్మెల్సీ నాగబాబు కూడా పవన్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. "మన ప్రియతమ నాయకుడు పవన్ కల్యాణ్‌కు శస్త్రచికిత్స విజయవంతమైంది. ఆయన కొన్ని రోజులు విశ్రాంతి తీసుకుని, నూతన శక్తితో తిరిగి వస్తారు. ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని మనమందరం ప్రార్థిద్దాం" అని పోస్ట్ చేశారు. మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి కూడా పవన్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ఎక్స్ లో పోస్ట్ చేశారు. దీనికి పవన్ స్పందిస్తూ, "నా ఆరోగ్యం, కోలుకోవడం కోసం మీరు తెలిపిన శుభాకాంక్షలకు ధన్యవాదాలు వైఎస్ జగన్ గారూ. నేను క్రమంగా కోలుకుంటున్నాను. మీ ఆదరణకు కృతజ్ఞుడను" అని బదులిచ్చారు.

వీరితో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు, గవర్నర్ అబ్దుల్ నజీర్, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, భూపతిరాజు శ్రీనివాస వర్మ, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, రాష్ట్ర మంత్రులు నారా లోకేశ్, నారాయణ, అచ్చెన్నాయుడు, సత్యకుమార్ యాదవ్, స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తదితరులు పవన్ కల్యాణ్ కోలుకోవాలం తమ సందేశాల్లో పేర్కొన్నారు. సినీ పరిశ్రమ నుంచి జూనియర్ ఎన్టీఆర్, అల్లు అర్జున్, సాయి ధరమ్ తేజ్ వంటి ప్రముఖులు కూడా ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అందరి ప్రేమ, ఆప్యాయతలకు పవన్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం పవన్ కల్యాణ్ ఆరోగ్యం నిలకడగా ఉందని, పూర్తి విశ్రాంతి అనంతరం త్వరలోనే విధుల్లో చేరతారని జనసేన వర్గాలు తెలిపాయి.

# ఒప్పందానికి ఒప్పుకోకపోతే విధ్వంసమే..

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇరాన్‌కు మరోసారి తీవ్రమైన హెచ్చరికలు జారీ చేశారు. ఒప్పందానికి అంగీకరించకపోతే ఇరాన్‌లోని ప్రతి విద్యుత్ కేంద్రాన్ని, ప్రతి వంతెనను నాశనం చేస్తామని స్పష్టం చేశారు. అయితే, ఇదే సమయంలో ఇరు దేశాల మధ్య చర్చల కోసం రేపు (ఏప్రిల్ 20న) అమెరికా ప్రతినిధి బృందం పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్‌కు వెళ్లనుందని వెల్లడించారు.

ఈ మేరకు ట్రూత్ సోషల్ వేదికగా ట్రంప్ ఒక పోస్ట్ చేశారు. "మేం చాలా న్యాయమైన ఒప్పందాన్ని ప్రతిపాదిస్తున్నాం. దానికి వారు అంగీకరిస్తారని ఆశిస్తున్నాం. ఒకవేళ ఒప్పుకోకపోతే, ఇరాన్‌లోని ప్రతి విద్యుత్ కేంద్రాన్ని, ప్రతి వంతెనను అమెరికా కూల్చేస్తుంది. ఇకపై మంచిగా వ్యవహరించేది లేదు" అని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. ఇరాన్ హంతక యంత్రాంగాన్ని అంతం చేసే సమయం వచ్చిందని, గత 47 ఏళ్లుగా ఇతర అధ్యక్షులు చేయలేని పనిని తాను చేస్తానని అన్నారు.

గతంలో ఏప్రిల్ 11న ఇస్లామాబాద్‌లో పాకిస్థాన్ మధ్యవర్తిత్వంతో జరిగిన చర్చలు విఫలమయ్యాయి. ఇరాన్ అణు కార్యక్రమాన్ని నిలిపివేయాలని అమెరికా డిమాండ్ చేయగా, తమపై విధించిన ఆంక్షలు ఎత్తివేసి, స్తంభింపజేసిన ఆస్తులను విడుదల చేయాలని ఇరాన్ కోరింది. ఆ చర్చలు విఫలమవ్వడంతో హర్మూజ్ జలసంధిలో అమెరికా నావికాదళ దిగ్బంధనం విధించగా, దానికి ప్రతిగా ఇరాన్ ఆ జలసంధిని మూసివేసింది.

కాగా, హర్మూజ్ జలసంధిలో ఇరాన్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించిందని ట్రంప్ ఆదివారం ఆరోపించారు. ఫ్రాన్స్, బ్రిటన్‌కు చెందిన నౌకలపై ఇరాన్ కాల్పులు జరిపిందని తెలిపారు. జలసంధిని మూసివేయడం వల్ల ఇరాన్‌కే రోజుకు 500 మిలియన్ డాలర్ల నష్టం వాటిల్లుతుందని అన్నారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరిన నేపథ్యంలో సోమవారం జరగనున్న చర్చలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# అరుదైన వ్యాధుల చిన్నారుల కోసం

# 'ప్రాజెక్ట్ పునర్విక'ను ప్రకటించిన మంత్రి లోకేష్

ద

గత కొన్ని వారాలుగా పునర్విక కథ కేవలం ఒక వైద్య వార్తగా మిగిలిపోలేదు. కోట్లాది మందికి అదొక ఉద్వేగభరితమైన అంశంగా మారింది. దేశవ్యాప్తంగా ఎంతోమంది ప్రార్థనలు, విరాళాలతో ముందుకొచ్చారు. ఎందుకంటే, ప్రతి ఒక్కరూ ఆ చిన్నారిలో తమ సొంత బిడ్డను చూసుకున్నారు. ఈ విషయం గురించి నేను మొదటిసారి విన్నప్పుడు, ఒక్క ఇంజెక్షన్‌కు రూ.16 కోట్లా అని నేను నిశ్చేష్టుడినయ్యాను.

కేవలం ఒక పాపకు సహాయం చేయడంతో ఆగిపోవాలని నేను అనుకోలేదు. ఈ సమస్య లోతుపాతులను అర్థం చేసుకోవాలనుకున్నాను. ఈ మందు ఎలా తయారవుతుంది, ఎక్కడి నుంచి వస్తుంది, దాని ధర ఎందుకంత ఎక్కువ, భారతదేశానికి ఎలా దిగుమతి అవుతుంది వంటి ప్రతి విషయాన్ని నేను స్వయంగా తెలుసుకోవడం ప్రారంభించాను.

ఈ ప్రయాణంలో నాకు ఎంతో మంది వైద్యులు, నిపుణులతో మాట్లాడే అవకాశం కలిగింది. వారిలో, ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురంకు చెందిన డాక్టర్ రమేష్ నన్ను ఎంతగానో ఆకట్టుకున్నారు. అరుదైన వ్యాధులపై ఆయనకున్న పరిజ్ఞానం అద్భుతం. ఆయన నిబద్ధత కేవలం వృత్తిపరమైనది కాదు, అది వ్యక్తిగతమైనది. ఏదైనా మార్పు తేవాలన్న ఆయన తపన స్పష్టంగా కనిపించింది.

నిన్నటి వరకు నేను పునర్వికను కలవలేదు. కానీ, చివరకు ఆ చిన్నారిని చూసినప్పుడు నా మనసు బరువెక్కింది. అంత చిన్న వయసులో అంత గట్టిగా పోరాడుతున్న ఆమెను చూశాక, ఇది ఒక్క చిన్నారి సమస్య కాదని అర్థమైంది. మన దేశంలో అరుదైన జన్యుపరమైన వ్యాధులతో నిశ్శబ్దంగా పోరాడుతున్న వేలాది మంది పిల్లల కథ ఇది. నిన్న డాక్టర్ రమేష్ అరుదైన వ్యాధులపై నాకు ఒక వివరణాత్మక ప్రజెంటేషన్ ఇచ్చారు. వీటి చికిత్సకు లక్షలు, కోట్లు ఖర్చవుతాయి. చాలా కుటుంబాలు వాటిని భరించలేవన్నది కఠిన వాస్తవం.

పునర్విక అదృష్టవంతురాలు. మరి మిగతా వారి సంగతేంటి? ఈ ప్రశ్న నన్ను వెంటాడింది. అందుకే, ఈ రోజు నేను ఒక ముందడుగు వేయాలనుకుంటున్నాను. "ప్రాజెక్ట్ పునర్విక"ను ప్రకటిస్తున్నాను.

ఈ కార్యక్రమం ద్వారా:
అరుదైన వ్యాధులపై విధానపరమైన మద్దతు కోసం కేంద్ర ప్రభుత్వంతో కలిసి పనిచేస్తాం.
ఖరీదైన చికిత్సల ఖర్చు తగ్గించడానికి గ్లోబల్ ఫార్మా కంపెనీలతో చర్చిస్తాం.
దేశీయంగా మందుల తయారీకి భారత ఫార్మా కంపెనీలు, వైద్యులతో కలిసి పనిచేస్తాం.
ప్రజల్లో అవగాహన పెంచి, ఏ కుటుంబం ఒంటరిగా పోరాడకుండా ఒక సహాయ వ్యవస్థను నిర్మిస్తాం.

పునర్వికకు జీవితంలో రెండో అవకాశం లభించింది. మరెందరో చిన్నారులకు ఆ అవకాశం దక్కేలా మనం చూడాలి. ఎందుకంటే, తల్లిదండ్రుల ఆర్థిక స్థోమతను బట్టి ఏ బిడ్డ భవిష్యత్తు ఆధారపడకూడదు. కలిసికట్టుగా మనం ఇది సాధించగలం. కచ్చితంగా సాధిస్తాం" అని లోకేశ్ వివరించారు.

ఇకపై, 'ప్రాజెక్ట్ పునర్విక' ద్వారా రాష్ట్రవ్యాప్తంగా అరుదైన వ్యాధులతో బాధపడే చిన్నారులందరికీ ప్రభుత్వమే అండగా నిలుస్తుంది. వారికి అవసరమైన ఖరీదైన ఇంజెక్షన్లు, మందులు, ఆర్థిక సహాయాన్ని ఈ ప్రాజెక్ట్ కింద అందిస్తారు. లోకేష్ తీసుకున్న ఈ నిర్ణయంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. ఆయన పోస్ట్ చేసిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# గచ్చిబౌలిలో సైబర్‌బాద్ క్లీన్ స్వీప్ డ్రైవ్ ప్రారంభం

రంగారెడ్డి
సైబర్‌బాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని టీఎన్జీవోఎస్ కాలనీలో సైబర్‌బాద్ క్లీన్ స్వీప్ డ్రైవ్ ( సి సి ఎస్ డి ) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గౌరవ శాసన మండలి తొలి చైర్మన్ శ్రీ స్వామి గౌడ్ గారు, డీసీ శ్రీ సేవా ఇస్లావత్ గారు, సిఎంసి అధికారులు, కాలనీ వాసులతో కలిసి పిఎసి చైర్మన్ శ్రీ ఆరెకపూడి గాంధీ గారు ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి ప్రారంభించారు.

ఈ సందర్భంగా గాంధీ గారు మాట్లాడుతూ కాలనీల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించి పరిశుభ్రమైన వాతావరణం కల్పించడమే ఈ డ్రైవ్ లక్ష్యమని తెలిపారు. ప్రతి విభాగానికి ఆటో/టిప్పర్ ఏర్పాటు చేసి చెత్త సేకరణను వేగవంతం చేస్తున్నామని చెప్పారు. అలాగే సి అండ్ డి వ్యర్థాల తొలగింపుకు టిప్పర్లు, జెసిబి లను వినియోగిస్తున్నామని వివరించారు.

ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, ఎలక్ట్రికల్, యు బి డి విభాగాలు సమన్వయంతో పని చేస్తూ రోడ్లు శుభ్రపరచడం, ఆక్రమణల తొలగింపు, వైర్ల సర్దుబాటు, చెట్ల కత్తిరింపు వంటి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజలు కూడా పరిశుభ్రతలో భాగస్వాములు కావాలని, స్వచ్ఛమైన సైబర్‌బాద్ నిర్మాణంలో ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో అధికారులు, స్థానిక నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.




# ప్రజలే ప్రభుత్వానికి బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలి

(ప్రభుత్వంపైనా, కూటమి పార్టీలపైనా కొందరు పనిగట్టుకుని అసత్యాలు ప్రచారం చేస్తున్నారని, వివిధ మార్గాల ద్వారా తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేసే ప్రయత్నం చేస్తున్నారని, ఈ కుట్రలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని స్పష్టం చేశారు. "ప్రజలకు వాస్తవాలు తెలిస్తే వారే విశ్లేషించుకుంటారు. పరిపాలనలో ప్రభుత్వం పడుతున్న కష్టాన్ని వారికి వివరిస్తే, ప్రత్యర్థుల కుట్రలను తిప్పికొట్టేలా ప్రజలే ప్రభుత్వానికి బ్రాండ్ అంబాసిడర్లుగా మారతారు" అని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. గత ఎన్నికల్లో నాటి ప్రభుత్వం ఎన్ని అణచివేత చర్యలకు పాల్పడినా, ప్రజలు వాస్తవాలను గ్రహించి కూటమికి అద్భుతమైన విజయాన్ని అందించారని ఈ సందర్భంగా గుర్తుచేశారు. వాస్తవాలను ప్రజలకు తెలియజేయడమే మన ప్రధాన బాధ్యత అని ఆయన అన్నారు. పార్టీలో నేతలకు, కార్యకర్తలకు మధ్య భావోద్వేగ బంధాన్ని బలోపేతం చేసేందుకు నిర్వహిస్తున్న శిక్షణా తరగతులు, 'కాఫీ కబుర్లు' వంటి కార్యక్రమాలు సత్ఫలితాలనిస్తున్నాయని చంద్రబాబు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ తరగతుల ద్వారా పార్టీ సిద్ధాంతాలను వివరించడంతో పాటు, క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పథకాల అమలు తీరుపై ఫీడ్‌బ్యాక్ తీసుకునే అవకాశం కలుగుతోందని తెలిపారు. పార్టీ కార్యకర్తల కుటుంబాల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, వారి విద్య, వైద్యం, ఉపాధి కోసం 'ఎథిక్ ఎకనమిక్ ఎంపవర్‌మెంట్' అనే వ్యవస్థను సమగ్రంగా తీర్చిదిద్దుతున్నామని వెల్లడించారు. ఈ నెల 29వ తేదీన పార్టీ నూతన కార్యవర్గం బాధ్యతలు స్వీకరించనుందని, దీనికి సంబంధించిన ఏర్పాట్లు జరుగుతున్నాయని నేతలు ముఖ్యమంత్రికి తెలియజేశారు. అలాగే, త్వరలో జరగనున్న మహానాడు నిర్వహణ కమిటీల ఏర్పాటుపైనా కసరత్తు చేస్తున్నట్టు సీఎంకు వివరించారు.

# మేనిఫెస్టో విడుదల చేసిన స్టాలిన్

పట్టణ రవాణా వ్యవస్థను మెరుగుపరచడంలో భాగంగా, చివరి మైలు కనెక్టివిటీ కోసం 1,000 కొత్త మినీ బస్సులను ప్రవేశపెట్టనున్నట్లు డీఎంకే హామీ ఇచ్చింది. ఈ బస్సులు వీధులను బస్టాప్‌లు, మెట్రో స్టేషన్లు, రైల్వే హబ్‌లతో కలుపుతాయి. దీనికి తోడు, ట్రాఫిక్ రద్దీని తగ్గించి, ప్రయాణ సమయాన్ని 25 శాతం వరకు తగ్గించేందుకు ఏఐ (ఏఐ) ఆధారిత ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ వ్యవస్థను తీసుకొస్తామని మేనిఫెస్టోలో పేర్కొన్నారు. కీలకమైన మౌలిక వసతుల ప్రాజెక్టుల పూర్తికి స్పష్టమైన గడువులను నిర్దేశించారు. ఎన్నూర్ నుంచి పూంజేరి వరకు చెన్నై పెరిఫెరల్ రోడ్ ప్రాజెక్టుతో సహా పదికి పైగా ప్రధాన పథకాలను 2027 నాటికి పూర్తి చేస్తామని తెలిపారు. మెట్రో రైలు విస్తరణ, స్టార్మ్ వాటర్ డ్రెయిన్ పనులను 2028 నాటికి, భూగర్భ డ్రైనేజీ ప్రాజెక్టులను 2027 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. 2029 నాటికి ప్రపంచ స్థాయి రహదారి మౌలిక వసతులను కల్పిస్తామని హామీ ఇచ్చారు. భవిష్యత్ ఆర్థిక వ్యవస్థను దృష్టిలో ఉంచుకుని, రూ.10,000 కోట్ల పెట్టుబడితో 'గ్లోబల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్' ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఏఐ, యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్, గేమింగ్ వంటి రంగాలపై దృష్టి సారించే ఈ కేంద్రం ద్వారా 20,000 అధిక వేతన ఉద్యోగాలను సృష్టిస్తామని హామీ ఇచ్చారు. మరోవైపు, వీధికుక్కల సమస్యకు శాస్త్రీయ పరిష్కారంగా, యానిమల్ బెర్త్ కంట్రోల్ కార్యక్రమాన్ని బలోపేతం చేస్తామని, వెటర్నరీ వైద్యులు, డాగ్ క్యాచర్ల సంఖ్యను మూడు రెట్లు పెంచుతామని తెలిపారు. వీటితో పాటు, మెట్రో వాటర్ కనెక్షన్లు లేని ప్రాంతాల్లో ఆర్వో ప్లాంట్లు, అన్ని నివాస ప్రాంతాల్లో హై-ఇంటెన్సిటీ వీధి దీపాలు వంటి హామీలను కూడా ఈ మేనిఫెస్టోలో పొందుపరిచారు.

# పవన్ కల్యాణ్ గారూ... మీరు త్వరగా కోలుకోవాలి: జగన్

ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ శనివారం సాయంత్రం శస్త్రచికిత్స చేయించుకున్న నేపథ్యంలో, వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ స్పందించారు. పవన్ త్వరగా, సంపూర్ణంగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టారు. కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న పవన్ కల్యాణ్ కు నిన్న హైదరాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో వైద్యులు శస్త్రచికిత్స నిర్వహించారు. ఈ సర్జరీ విజయవంతం అయిందని, ప్రస్తుతం ఆయన కోలుకుంటున్నారని తెలిసింది. ఈ క్రమంలో పలువురు రాజకీయ, సినీ ప్రముఖులు, అభిమానులు ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగిరావాలని సోషల్ మీడియా వేదికగా ఆకాంక్షలు తెలుపుతున్నారు. ఈ నేపథ్యంలోనే జగన్ కూడా స్పందించారు. "పవన్ కల్యాణ్ గారు శస్త్రచికిత్స అనంతరం త్వరగా, సంపూర్ణంగా కోలుకోవాలని ఆశిస్తున్నాను" అని తన పోస్టులో జగన్ పేర్కొన్నారు.

# రంగులు మార్చడంలో నరేంద్ర మోదీజీ అభినవ ఊసరవెల్లి:


, దానికి నియోజకవర్గాల పునర్విభజనతో లింకు పెట్టాల్సిన అవసరం ఏమొచ్చింది? మళ్లీ సవరణ బిల్లు తెచ్చి, ప్రతిపక్షాలు అడ్డుకున్నాయని బీద ఏడుపులు ఎందుకు? రాజకీయ స్వలాభం కోసం విపక్షాలపై శాపనార్థాలు పెట్టడం దేనికి?" అని ప్రధానిని సూటిగా ప్రశ్నించారు. ప్రధాని మోదీకి మహిళల ఆత్మగౌరవంపై నిజంగా చిత్తశుద్ధి ఉంటే, 'నారీ శక్తి వందన్ అధినియమ్-2023' చట్టాన్ని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. డీలిమిటేషన్‌తో ఎలాంటి సంబంధం లేకుండా ప్రస్తుతమున్న 543 పార్లమెంట్ స్థానాల్లోనే మహిళా రిజర్వేషన్లు పాటించాలని కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ అత్యంత శాస్త్రీయంగా జరగాలని షర్మిల అభిప్రాయపడ్డారు. "ముందుగా 2026 జనాభా లెక్కలు అందుబాటులోకి రావాలి. ఆ తర్వాత కులగణన జరిపి ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల జనాభా తేల్చాలి. ఈ గణాంకాల ఆధారంగానే డీలిమిటేషన్‌లో రిజర్వేషన్లు కేటాయించాలి. వెనుకబడిన కులాలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించి న్యాయం చేయాలి. చిన్న రాష్ట్రాల వాదనలను పరిగణనలోకి తీసుకొని ఆమోదయోగ్యమైన పరిష్కారం చూపాలి. బీజేపీకి దమ్ముంటే 2029 ఎన్నికలలోపు ఈ ప్రక్రియ మొత్తం పూర్తి చేయాలి" అని ఆమె సవాల్ విసిరారు. "శాశ్వత అధికారం కోసం రాజ్యాంగాన్ని మార్చాలన్న బీజేపీ కుతంత్రాన్ని అడ్డుకోవడంలో విపక్షాలు విజయం సాధిస్తే, ఆడలేక మద్దెల ఓడు అన్నట్లు మహిళలను అడ్డుపెట్టుకుని మోదీ మాట్లాడటం సిగ్గుచేటు. 2029 ఎన్నికల్లో లబ్ధి కోసం రాష్ట్రాల సమైక్యతను దెబ్బతీయాలని చూస్తే విపక్షం గుణపాఠం చెబుతుంది" అని షర్మిల హెచ్చరించారు. చేతనైతే మహిళా రిజర్వేషన్లను వెంటనే అమలు చేసి చూపాలని, శాస్త్రీయ పద్ధతిలో పునర్విభజన చేపట్టాలని ప్రధాని మోదీకి, మతతత్వ బీజేపీకి, ఎన్డీఏ పక్షాలకు కాంగ్రెస్ పార్టీ తరఫున సవాల్ విసురుతున్నానని ఆమె స్పష్టం చేశారు.

RNI No Tel / 2012 /4241
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in



# వేమిరెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే నాగేశ్వరరావు






కందుకూరు
నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను కందుకూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు హాజరై, కేక్ కట్ చేసి ఎంపీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నేతలకు కేక్ తినిపించారు.
ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ రాజకీయ, సేవా రంగాల్లో సేవ చేస్తూ, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రజల మనసుల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారని అన్నారు. కందుకూరు నియోజకవర్గం అభివృద్ధికి పెద్ద మనసుతో సహకరిస్తున్నారని చెప్పారు. ఎంపీ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి షేక్ సలాం, పార్టీ నేతలు పిడికిటి వెంకటేశ్వర్లు, ఉప్పుటూరి శ్రీను, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధు, రాష్ట్ర ముస్లిం మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, రాష్ట్ర వాణిత్సవ భాగం కార్యనిర్వాహక కార్యదర్శి కూనం నరేంద్ర, నెల్లూరు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ రూబీ, పార్టీ నేతలు ముచ్చు వేణు, చుండూరు శ్రీను, షేక్ ఫిరోజ్, కల్లూరి వెంకటేశ్వర్లు, పసుపులేటి రమణయ్య, నల్లూరి సూర్యనారాయణ, షేక్ నజీర్, ఘట్టమనేని సుబ్బారావు, నీలిశెట్టి శివరామకృష్ణ, గుమ్మా శివ ఇతర నాయకులు పాల్గొన్నారు.

# మైనర్లకు వాహనాలు ఇచ్చినట్లయితే యజమానులు, తల్లిదండ్రులపై చర్యలు

## -పిల్లల భద్రతే లక్ష్యం మైనర్ డ్రైవింగ్‌ను కట్టడి చేయాలి:జిల్లా ఎస్పీ .హర్షవర్ధన్ రాజ

ఒంగోలు,
వేసవి సెలవుల నేపథ్యంలో ప్రకాశం మరియు మార్కాపురం జిల్లాల ప్రజలు సురక్షితమైన ప్రయాణాలు సాగించాలని, ముఖ్యంగా వేసవి సెలవుల నేపథ్యంలో పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలని జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు, కోరారు. ఈ మేరకు వాహనదారులు మరియు తల్లిదండ్రుల కోసం ప్రత్యేక సూచనలు తెలియచేశారు.
వేసవి సెలవుల్లో మైనర్లు (18 ఏళ్ల లోపు వారు) సరదా కోసం ద్విచక్ర వాహనాలు లేదా ఇతర వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలకు గురయ్యే అవకాశాలు ఉంటాయని తెలిపారు. ట్రాఫిక్ నియమాలను పూర్తిగా అవగాహన లేకుండా వాహనాలు నడపడం ప్రాణాపాయానికి దారి తీస్తుందని హెచ్చరించారు.మైనర్లకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరమని, మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వాహన యజమానులు మరియు తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడమే కాకుండా భారీ జరిమానాలు, జైలు శిక్ష కూడా విధించే అవకాశం ఉందని స్పష్టం చేశారు.అలాగే తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వారు ఎక్కడికి వెళ్తున్నారు, ఏమి చేస్తున్నారు అనే విషయాలపై పర్యవేక్షణ అవసరమని సూచించారు. హెల్మెట్ వినియోగం, ట్రాఫిక్ నియమాల పాటించడం వంటి విషయాల్లో చిన్నప్పటి నుంచే అవగాహన కల్పించాలని తెలిపారు. మీ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని వారికి వాహనాలు ఇవ్వకుండా కట్టడి చేయాలని, భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని ఎస్పీ తెలియచేశారు.
రద్దీ సమయాల్లో లేదా ట్రాఫిక్ జామ్‌ల సమయంలో వాహనదారులు సహనం కోల్పోయి రాంగ్ రూట్‌లో వెళ్లడం, అడ్డదిడ్డంగా వాహనాలు నడపడం చేయకూడదని సూచించారు. వరుస క్రమంలో వేచి ఉండి ట్రాఫిక్ క్లియర్ అయ్యే వరకు పోలీసులకు సహకరించాలని కోరారు.
సుదూర ప్రయాణాలకు బయలుదేరే ముందు వాహనం టైర్లు, బ్రేకులు, ఇంజిన్ పరిస్థితిని తప్పనిసరిగా తనిఖీ చేసుకోవాలని తెలిపారు. జాతీయ రహదారులపై ప్రయాణించే సమయంలో రోడ్డు




భద్రతా నియమాలను ఖచ్చితంగా పాటించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ హైవేలపై వాహనాలను నిలపరాదని హెచ్చరించారు.
ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి వాహనదారుడు భద్రతా నియమాలను పాటించాలని సూచించారు. అతివేగం, మైనర్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని సూచించారు. పిల్లల భద్రతే లక్ష్యంగా మైనర్ డ్రైవింగ్‌ను కట్టడి చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.

# శక్తి చిన్నపిల్లల హాస్పిటల్ కందుకూరు వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా శిబిరం

**చిన్నపిల్లలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే శక్తి చిన్నపిల్లల హాస్పిటల్ లక్ష్యం**
**వైద్య నిపుణులు కె.వి అశోక్ చౌదరి**



గుడ్లూరు,
శక్తి చిన్నపిల్లల హాస్పిటల్ కందుకూరు వారి ఉచిత మెగా వైద్య శిబిరం గుడ్లూరు హై స్కూల్ నందు ఆదివారం నిర్వహించారు. కందుకూరు శక్తి చిన్నపిల్లల హాస్పిటల్ వైద్యనిపుణులు డాక్టర్ కె.వి అశోక్ చౌదరి పాల్గొని చిన్న పిల్లలను పరీక్షించి వారికి అన్ని రకాల పరీక్షలు ఉచితంగా చేసి మందులు ఉచితంగా అంద చేశారు, అంతే కాకుండాఈ ఎండాకాలంలో పిల్లలకు డీ హైడ్రేషన్ కారణంగా వచ్చే ఆటలమ్మ, చంపలమ్మ, దద్దు వంటి అంటు వ్యాధులకు పాటించవలసిన జాగ్రత్తలను పిల్లల తల్లిదండ్రులకు సూచించడం జరిగింది. ఈ సందర్భంగా శక్తి చిన్న పిల్లల హాస్పిటల్ వైద్య నిపుణులు డాక్టర్. కె.వి అశోక్ చౌదరి మాట్లాడుతూ మా శక్తి చిన్నపిల్లల హాస్పిటల్ ఆధ్వర్యంలో కందుకూరు నియోజకవర్గంలో ప్రతి మండల కేంద్రంలో ఉచిత మెగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి, చిన్నపిల్లలకు సంబంధించిన అన్ని రకాల వైద్య పరీక్షలు ఉచితంగా చేసి , మందులు ఉచితంగా పంపిణీ చేసి వైద్య సేవలు అందిస్తామని, అంతేకాకుండా మా కందుకూరు శక్తి చిన్నపిల్లల హాస్పిటల్ నందు చిన్నపిల్లలకు సంబంధించిన అన్ని రకాల వైద్య సేవలు 24/7 గంటలు అందుబాటులో ఉండి చిన్న పిల్లలకు సంబంధించిన మెరుగైన వైద్య సేవలు అందించడమే మా శక్తి చిన్నపిల్లల హాస్పిటల్ వారి లక్ష్యమని, అంతే కాకుండా నవజాత శిశువులు అనగా నెలలు తక్కువ నిండిన , బరువు తక్కువ గా ఉన్న పురిటి పిల్లల అత్యవసర చికిత్సలకు అత్యాధునిక (×జఖ, వెంటిలేటర్) పరికరాలతో మన శక్తి హాస్పిటల్ లో మాత్రమే చికిత్స చేస్తున్నామని , గత ఏడాది కాలంలో మేము చికిత్స అందించిన 150 కి పైగా నవజాత పిల్లలకు చికిత్స అందించి, సురక్షితంగా తల్లి తండ్రులకి, అప్పగించిన ఘనత మా శక్తి హాస్పిటల్ ది అని తెలియజేశారు. కావున తల్లి తండ్రులు సుదూర ప్రాంతాల కి వెళ్ళి మీ డబ్బు, సమయం వృధా చేసుకోకుండా పిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని మా హాస్పిటల్ సేవలను ఉపయోగించుకో వలసిందిగా కోరుకుంటున్నాము. ఈ అవకాశాన్ని ఇచ్చిన హైస్కూల్ హెడ్మాస్టర్ కి ధాన్యవాదాలు తెలిపారు.





## ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి బర్త్ డే విషెస్ తెలిపిన ఎమ్మెల్యే ఇంటూరి

కందుకూరు,
నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి 70వ జన్మదినం సందర్భంగా కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.
ఆదివారం నెల్లూరులోని ఎంపీ నివాసానికి వెళ్ళి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. సంపూర్ణ ఆయురారోగ్యాలతో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని, రాజకీయరంగంలో ఉన్నత పదవులు చేపట్టాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావు ఆకాంక్షించారు.
ఎమ్మెల్యే వెంట నెల్లూరు పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షులు ఉన్నం వీరాస్వామి, కందుకూరు మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ ఉప్పుటూరి శ్రీనివాసరావు, రాష్ట్ర ముస్లిం మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, కందుకూరు పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ సలాం, ఆర్యవైశ్య నాయకుడు మురారిశెట్టి సుధీర్ తదితరులు ఉన్నారు.





# పదవీ విరమణ సభలో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



కందుకూరు,
పొన్నలూరు మండలం ముప్పాళ్ళ హైస్కూల్ లో సైన్స్ టీచర్ గా పని చేస్తున్న ఆకురాతి బలరామకృష్ణ పదవీ విరమణ సభ కందుకూరు పట్టణంలోని జనార్ధన స్వామి కళ్యాణ మండపంలో ఆదివారం మధ్యాహ్నం జరిగింది. కందుకూరు ఎం ఎల్ ఏ ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆకురాతి బలరామకృష్ణ, ఉపాధ్యాయ వృత్తికి వన్నెతెచ్చారని ప్రశంసించారు. పిల్లలకు పాఠాలు బోధించడంలోనూ, సమాజ సేవా కార్యక్రమాల్లో పాల్గొనడంలోనూ బలరామకృష్ణ ముందుంటారని కొనియాడారు. తనకు చేతనైనంతలో విద్యాభివృద్ధికి సహకరించడం గొప్ప విషయమన్నారు. అందుకే జిల్లా మరియు రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు వెతుక్కుంటూ వచ్చాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.అనంతరం బలరామకృష్ణను ఎమ్మెల్యే నాగేశ్వరరావు ఘనంగా సత్కరించి, పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన శేషజీవితం సంతోషంగా గడవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బలరామకృష్ణ బంధువులు, పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చేగు బాలాజీ వారి కుమారుడు తిరుమల నరసింహను అభినందించిన ఎస్ఐ శివ నాగరాజు గుడిలో దొరికిన బంగారు బ్రాస్లెట్ పోలీసులకు అప్పగింత




కందుకూరు, కందుకూరు పట్టణంలో శ్రీ అంకమ్మ తల్లి దేవాలయంనకు పెద్ద బజారులో టిఫిన్ హోటల్, మిక్చర్ బండి నిర్వహిస్తున్న చేగు బాలాజీ వారి కుమారుడు అమ్మవారి దర్శనం కోసం వెళ్ళిన తరుణంలో ఆలయ ప్రాంగణంలో బంగారు బ్రాస్లెట్ దొరికింది, చేగు బాలాజీ వారి కుమారుడు నిజాయితీగా మంచి మనసుతో కందుకూరు పోలీస్ స్టేషన్లో పట్టణ ఎస్సై శివ నాగరాజుకు అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ చేగు బాలాజీ వారి కుమారుడు లాంటి నిజాయితీపరులు ఉండటం ఎంతో గొప్ప విషయం అని, వారిని అభినందించారు. ఈ బ్రాస్ లైట్ పోగొట్టుకున్న వారు పట్టణ పోలీస్ స్టేషన్కు వచ్చి తగిన ఆధారాలు చూపించి తీసుకున్న వెళ్లవలసిందిగా పట్టణ ఎస్సై శివ నాగరాజు తెలిపారు .

# హాస్పిటల్ అభివృద్ధికి 29,000 విలువైన సామగ్రి బహూకరణ



కందుకూరు,
స్థానిక శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు చేతుల మీదుగా తెలుగుదేశం పార్టీ నాయకులు మధిర మధు తన తండ్రి మాజీ విశ్వబ్రాహ్మణ సంఘం ప్రెసిడెంట్ మధిర వీరబ్రహ్మాచారి జ్ఞాపకార్థం ఏరియా ఆసుపత్రికి 29,000 విలువ చేసే వైద్య సామగ్రిని అందజేశారు.ఈ సందర్భంగా నెబులైజర్లు, డ్రెస్సింగ్ బిన్స్ మరియు రెండు వోల్టాస్ వాటర్ కూలర్లు ఆసుపత్రి వినియోగార్థం సమర్పించబడినవి. ఆసుపత్రి సేవల మెరుగుదలకు ఈ సామగ్రి ఉపయోగపడుతుందని నిర్వాహకులు తెలిపారు.
ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీ ఇంటూరి నాగేశ్వరరావు , మధిర మధు చేసిన సేవలను అభినందిస్తూ, సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో వైద్యులు, వైద్య సిబ్బంది, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# జీర్లపల్లి లో గాలి వాన బీభత్సం











ఝురాసంగం ఏప్రిల్19

ఝురాసంగం మండలం జీర్ల పల్లి గ్రామం లో గాలీవాన బీభత్సానికి . ఆదివారం సాయంత్రం గాలీవాన బీభత్సంతో ప్రజలకు తీవ్ర నష్టం సంభవిం చింది. ఇంటి పై వేసుకున్న రేకులు వర్షం గాలి రావడం తో కిందపడిపోయయి. చెట్లు, స్తంబాలు నెలకొరిగాయి. దింతో గ్రామం లో ఇబ్బందులు పడిన ప్రజలను వారి ఇంటి వద్దకు వెళ్లి ఇబ్బందులను పరిశీలించిన గ్రామ సర్పంచ్ అమరేశ్వరి శివమణి, బి ఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు వెంకటరెడ్డి గ్రామ పెద్దలు వెళ్లి పరిశీలించారు

# నగర సంకీర్తన శోభాయాత్రతో ప్రారంభమైన హిందూ సమ్మేళనం

జహీరాబాద్, ఏప్రిల్ 19:



సనాతన ధర్మాన్ని పరిరక్షిస్తూ హైందవ జాతిని జాగృతపరచే దిశగా ఆదివారం స్థానిక శాంతినగర్ హనుమాన్ మందిరంలో ఏర్పాటు చేసిన హిందూ సమ్మేళనం కార్యక్రమాన్ని జహీరాబాద్ హరేకృష్ణ మూమెంట్ బృందం నగర సంకీర్తన చేస్తూ శోభయాత్రను ప్రారంభించింది. హౌసింగ్ బోర్డు కాలనీలోని శ్రీ హనుమాన్ మందిరం నుండి ప్రారంభమైన శోభాయాత్ర పార్క్, శాంతినగర్ వీధుల గుండా సాగి సభాస్థలికి చేరుకొంది. ఆరంభంలో బర్దిపూర్ ఆశ్రమం 1008 మహా మండలేశ్వర్ శ్రీ సిద్దేశ్వరానంద మహారాజ్ ఆశీర్వచనాలు అందజేశారు. మనిషి యొక్క మతి ద్వారానే మతం ఉద్భవించిందని, మనిషి ప్రవర్తన ద్వారా మత విశ్వాసాలు ప్రతిబింబిస్తాయన్నారు. సనాతన ధర్మాన్ని పరిరక్షిస్తూనే హిందూ జాతిని జాగృతం చేస్తున్న హరేకృష్ణ మూమెంట్ బృందాన్ని ఆయన అభినందించారు. అనంతరం దుద్యాల ఆశ్రమ పీఠాధిపతి శ్రీ సర్వేశ్వరాంబికా మహారాజ్ ఆధ్వర్యంలో సమ్మేళనం కొనసాగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షులు నర్సింహారెడ్డి, సగ్గం అశోక్ తదితరులు నిర్వహణ కార్యక్రమం చేపట్టారు. పిమ్మట అన్న మహాప్రసాదం వితరణ చేశారు.

# స్వయం సహాయక సంఘం భవన నిర్మాణంలో స్లాబ్ వేసిన నాయకులు

పుల్కల్ (ప్రతినిధి)



సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండలం బద్రి గూడ గ్రామపంచాయతీ లోని సెరిరాం రెడ్డి గూడ గ్రామంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాల మేరకు స్వయం సహాయక సంఘం భవన నిర్మాణంలో భాగంగా ఆదివారం స్లాబ్ వేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి 7వ వార్డు మెంబర్ అయినటువంటి మన్నే అనిత వినయ్ కుమార్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో మహిళల ప్రాముఖ్యత చాలా ఉంటుంది కాబట్టి మహిళలందరూ ఒకే దాటిపై ఉండి మన గ్రామ పంచాయతీని అభివృద్ధి చేసుకోవాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో పవన నిర్మాణ కాంట్రాక్టర్ మన్నె వినయ్ కుమార్, గ్రామ ఉపసర్పంచ్ చింత చంద్రయ్య, వార్డు సభ్యులు, చింతా ఆంజనేయులు, బైరు సంతోష, గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కలాలి రంగా గౌడ్, గ్రామ ప్రజలు ఎర్ర నాగభూషణం, దుబాయ్ శ్రీనివాస్, దుబాస్ లక్ష్మి, బైరు వీరమ్మ, ఏంపల్లి కేశవులు, వి ఏ ఒ వీరేశం మరియు తదితరులు పాల్గొన్నారు.



# నూతన గృహప్రవేశ వేడుకలో పాల్గొన్న వై. పండరి, రిటైర్డ్ ఫారెస్ట్ ఆఫీసర్ ఎం.శంకర్

మనూర్ న్యూస్

మనూర్ మండల పరిధిలోని షెల్గిర గ్రామంలో తుకారం నూతనంగా నిర్మించిన గృహప్రవేశ వేడుకల కార్యక్రమం ఘనంగా జరిగింది. తుకారాం ఆహ్వానం మేరకు నూతన గృహప్రవేశ వేడుక కార్యక్రమంలో పాల్గొన్న నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా రాష్ట్ర వైస్ చైర్మన్ వై పండరి, రిటైర్డ్ ఫారెస్ట్ ఆఫీసర్ ఎం.శంకర్ కుటుంబ సభ్యులు పాల్గొని పట్టు వస్త్రాలు పెట్టి శుభాకాంక్షలు తెలిపినారు.

# నిరుపేదలకు సొంత ఇంటి కల నెరవేరుస్తాం: చైర్మన్ నాగేష్ శెట్కార్



నారాయణఖేడ్:

నిరుపేదలకు సొంత ఇంటి కలను సాకారం చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని మున్సిపల్ చైర్మన్ నాగేష్ శెట్కార్ తెలిపారు. ఆదివారం పట్టణంలోని 7వ వార్డ్‌లో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో ఆయన పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని, త్వరలో రెండవ విడత ఇళ్ల పంపిణీ చేపడతామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు సాయిలు పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా బసవేశ్వర స్వామి జయంతి కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ సర్పంచ్ శేరికర్ పండరి నాథ్

నాగల్ గిద్ద న్యూస్

నాగల్ గిద్ద మండల పరిధిలోని శేరి దామర్ గిద్ద గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మల్గే రాజు, మాజీ ఎంపీటీసీ తాజా డిప్యూటీ సర్పంచ్ శేరికర్ పండరి నాథ్ అధ్వర్యంలో విశ్వగురు బసవేశ్వర జయంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ తాజా డిప్యూటీ సర్పంచ్ శేరికర్ పండరి నాథ్ పాల్గొని మహాత్మా బసవేశ్వర చిత్రపటానికి పుష్పగుచ్ఛాలు సమర్పించి నివాళులర్పించారు. ఈ మహాత్మా బసవేశ్వర జయంతి సందర్భంగా మాజీ ఎంపీటీసీ తాజా డిప్యూటీ సర్పంచ్ శేరికర్ పండరి నాథ్ మాట్లాడుతూ సమాజంలో సమానత్వం, న్యాయం, ధర్మం కోసం జీవితాంతం కృషి చేసిన మహానుభావుడు బసవేశ్వర స్వామి అని తెలిపారు ఆయన చూపించిన మార్గం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని, యువత ఆయన బోధనలను ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో వర్డ్ మెంబర్లు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# ఫీజుల ఒత్తిడి భరించలేక బీటెక్ విద్యార్థి ఆత్మహత్య

## కళాశాల యాజమాన్యంపై తల్లిదండ్రుల ఆరోపణలు

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఏప్రిల్ 19:–



ఇబ్రహీంపట్నం, ఫీజుల పేరుతో ప్రైవేట్ కళాశాల యాజమాన్యం వేధింపులకు గురిచేసిందనే ఆరోపణల నడుమ ఓ బీటెక్ విద్యార్థి ప్రాణాలు కోల్పోయిన విషాద ఘటన వెలుగులోకి వచ్చింది. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపుతోంది. ఇబ్రహీంపట్నం పరిధిలోని శ్రీ ఇందు కళాశాలలో బీటెక్ మూడో సంవత్సరం చదువుతున్న మ్యాదరి ప్రణీత్ కుమార్ (22), హయత్‌నగర్‌లోని తన నివాసంలో మృతి చెందినట్లు సమాచారం. ఫీజులు చెల్లించలేదనే కారణంతో కళాశాల యాజమాన్యం హాల్ టికెట్ ఇవ్వలేదని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.

ప్రణీత్ తండ్రి తెలిపిన వివరాల ప్రకారం, కళాశాలలో పనిచేస్తున్న కృష్ణమూర్తి అనే వ్యక్తి విద్యార్థిని సుమారు అరగంట పాటు నిలబెట్టి, ఫీజులు తప్పనిసరిగా చెల్లించాల్సిందేనని ఒత్తిడి తెచ్చినట్లు ఆరోపించారు. ఈ ఘటనతో తీవ్ర మనస్థాపానికి గురైన ప్రణీత్ ఈ నిర్ణయం తీసుకున్నాడని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంఘటనపై సమాచారం అందుకున్న హయత్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కళాశాల యాజమాన్యం ప్రవర్తనపై, విద్యార్థిపై జరిగిన ఒత్తిడిపై విచారణ కొనసాగుతోంది. ఈ ఘటనతో విద్యాసంస్థల్లో ఫీజుల విషయంలో విద్యార్థులపై ఒత్తిడి పెడుతున్న విధానాలపై మళ్లీ చర్చ మొదలైంది. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు, విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

## కవితక్క నూతన రాజకీయ ప్రస్థానం దిగ్విజయం కావాలని

# ఉమామహేశ్వరంలో ప్రత్యేక పూజలు

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఏప్రిల్ 19:–



తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, తెలంగాణ ఆడబిడ్డ కవితక్క ఈనెల 25వ తేదీన మేడ్చల్ వేదికగా ప్రకటించబోయే నూతన రాజకీయ పార్టీ ప్రజల ఆశీస్సులతో ప్రజాదరణ పొందాలని కోరుతూ, శ్రీశైలానికి ఉత్తర ద్వారంగా భావించే ప్రసిద్ధ శైవక్షేత్రం నాగర్‌కర్నూల్ జిల్లా నలమల్ల పర్వతశ్రేణుల్లోని ఉమామహేశ్వరంలో ఆదివారం ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగా రెడ్డి, రంగారెడ్డి జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు మంచిరెడ్డి విజయకిరణ్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ పూజా కార్యక్రమాలు జరిగాయి. స్వామివారిని దర్శించుకుని, కవితక్క చేపట్టబోయే ఈ చారిత్రాత్మక నిర్ణయం రాష్ట్ర రాజకీయాల్లో నవ శకానికి నాంది పలకాలని వారు ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ:“తెలంగాణ సంస్కృతిని, అస్తిత్వాన్ని విశ్వవ్యాప్తం చేసిన కవితక్క, ఇప్పుడు ప్రజల పక్షాన పోరాడేందుకు రాజకీయాల్లోకి రావడం హర్షించదగ్గ పరిణామం. ఆమె అడుగులు ప్రజల కోసం, ఆమె ఆరాటం ప్రజాసేవ కోసం, ఆమె ఆశయం రాష్ట్ర అభివృద్ధి కోసం అని వారు అన్నారు. ఈనెల 25న మేడ్చల్‌లోని అద్వయ కన్వెన్షన్ (మునీరాబాద్) వేదికగా జరగబోయే పార్టీ ప్రకటన ఒక చారిత్రక ఘట్టం కాబోతోంది. ఈ నూతన పార్టీకి ప్రజల మద్దతు మెండుగా ఉండాలని, రాబోయే రోజుల్లో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఈ పార్టీ ముందుకు సాగాలని వారు ఉమామహేశ్వరుని వేడుకున్నారు.“తెలంగాణ భవిష్యత్తు కోసం కవితక్క వేయబోయే ఈ ముందడుగును స్వాగతిస్తూ, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అభిమానులు, కార్యకర్తలు ఈ మహాత్కార్యంలో భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు

# నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన సూర్యోదయ కాలనీ యువకులు



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఏప్రిల్ 19:–

ఇబ్రహీంపట్నం: మండల పరిధిలోని రాయపోల్ గ్రామానికి చెందిన సూర్యోదయ కాలనీలో నివసించే నిరుపేద కుటుంబానికి చెందిన నర్కుడు యాదమ్మ ఇటీవల ఆకస్మికంగా మరణించింది. కుటుంబం ఆర్థికంగా బలహీనంగా ఉండటంతో. ఈ విషయం తెలుసుకున్న సూర్యోదయ కాలనీ యువకులు మనస్ఫూర్తిగా ముందుకొచ్చి తమ వంతు సహాయాన్ని అందించారు. కాలనీలోని యువకులు తలో కొంత మొత్తాన్ని సమకూర్చి మొత్తం 13 వేల రూపాయలను యాదమ్మ కుటుంబానికి అందజేశారు. అదేవిధంగా 12వ వార్డు సభ్యురాలు మొలుగు అనిత సంజీవ తన వంతు సహాయంగా 25 కిలోల బియ్యాన్ని అందజేసి కుటుంబానికి అండగా నిలిచారు. ఈ సహాయక కార్యక్రమంలో మొలుగు సంజీవ, చిన్నెల్లి మహేష్, మొలుగు రవి, మొలుగు శ్రీనివాస్, కర్రే ఇబ్రహీం, కర్రే శంకర్, చిన్నెల్లి లింగస్వామి తదితరులు పాల్గొన్నారు. కాలనీ వాసులు చూపిన ఈ మానవతా స్పందనకు గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

# తెలుగు ఉపాధ్యాయుడు సిహెచ్ విఠల్ కి ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్

నారాయణఖేడ్ న్యూస్ నారాయణఖేడ్ : మండలంలోనిఅబ్బెంద గ్రామ ఉపాధ్యాయుడు సిహెచ్ విఠల్ “తెలుగు సాహిత్యంలో రుద్రమదేవి“అనే అంశంపై పరిశోధన పూర్తి చేసి ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పట్టాను పొందారు.. విఠల్ కోహీర్ మండలం గురుజు వాడ ఉన్నత పాఠశాల లో విధులు నిర్వహిస్తున్నాడు . సాధారణ వ్యవసాయ కుటుంబంలో జన్మించిన విఠల్ ఉపాధ్యాయ వృత్తిలో బోధన చేస్తూనే ఉన్నత విద్య చదివి డాక్టరేట్ పొందడం ద్వారా విద్యార్థులకు ఉపాధ్యాయులకు ప్రేరణగా నిలిచాడు .అతన్ని స్థానిక ప్రజలు, మిత్రులు, బంధువులు సహా ఉపాధ్యాయులు శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు..



# సంఘటిత హిందూ సమాజమే శక్తి

## -గాయత్రీ పీఠాధిపతి జగద్గురు శ్రీశ్రీశ్రీ శ్రీకాంతేంద్ర స్వామి పిలుపు

## -హనుమకొండలో వైభవంగా హిందూ ధర్మ సమ్మేళనం

## -హిందూ సమ్మేళన ఆహ్వాన సమితి ఆధ్వర్యంలో.. అంగరంగ వైభవంగా విశ్వశాంతి హోమం

హనుమకొండ, ఏప్రిల్ 19:

దేశంలో హిందువులు ఎదుర్కొంటున్న సామాజిక, సాంస్కృతిక సమస్యలకు సంఘటిత హిందూ సమాజంతోనే శాశ్వత పరిష్కారం సాధ్యమని గాయత్రీ పీఠాధిపతి జగద్గురు శ్రీశ్రీశ్రీ డాక్టర్ శ్రీకాంతేంద్ర స్వామి అన్నారు. ఆదివారం హనుమకొండ టీఎన్జీవోస్ కాలనీ ఫేజ్-2, 60 ఫీట్ రోడ్ కాలనీవాసుల ఆధ్వర్యంలో స్థానిక పోచమ్మతల్లి ఆలయ ఆవరణలో హిందూ ధర్మ సమ్మేళన కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఆదివారం దొనకొండ లక్ష్మణ్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి గాయత్రీ పీఠాధిపతి జగద్గురు శ్రీశ్రీశ్రీ డాక్టర్ శ్రీకాంతేంద్ర స్వామి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రధాన వక్తగా కుటుంబ ప్రబోధన్ వరంగల్ విభాగ్ సంయోజక్ రాచకట్ల లక్ష్మణ సుధాకర్, మహిళా వక్తగా ప్రముఖ అడ్వకేట్, రాష్ట్ర సేవిక సమితి జిల్లా కార్యవాహిక సముద్రాల కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగద్గురు శ్రీకాంతేంద్ర స్వామి మాట్లాడుతూ.. దేశంలో హిందువులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు పరిష్కారం సంఘటిత హిందూ సమాజ ద్వారానే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. హిందూ ధర్మం, భారతదేశం విడదీయరాని తత్వాలని, ఒకటి ఆత్మ అయితే మరొకటి దేహమని అన్నారు. హిందూ ధర్మం గొప్పతనం "కలిసి బ్రతకడం బ్రతకనివ్వడం" అనే విలువలలో ప్రతిఫలిస్తుందని చెప్పారు. ఇతర మతాలను కూడా ఆదరించి, ఆశ్రయం ఇచ్చిన విశాల హృదయం హిందూ ధర్మానిదేనని పేర్కొన్నారు. అయితే కాలక్రమేణా ఆశ్రయం పొందిన వారే ఆక్రమణ ధోరణితో హిందువులపై దాడులు, మత మార్పిడులు చేపడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితులను ఎదుర్కోవాలంటే హిందువులంతా ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రధాన వక్త రాచకట్ల లక్ష్మణ



సుధాకర్ మాట్లాడుతూ.. దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి విశ్వగురువుగా నిలవాలంటే సమాజంలో సమగ్ర మార్పులు అవసరమని అన్నారు. ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఇచ్చిన పంచపరివర్తన్ పిలుపును ప్రతి ఒక్కరూ స్వీకరించాలని సూచించారు. సామాజిక సమరసత, పర్యావరణ పరిరక్షణ, స్వదేశీ వస్తువుల వినియోగం, ధార్మిక విలువలతో కూడిన కుటుంబ నిర్మాణం, పౌర విధుల పట్ల కట్టుబాటు వంటి అంశాలను ఆచరిస్తేనే దేశం లక్ష్యాలను చేరుకుంటుందని తెలిపారు. మహిళా వక్త సముద్రాల కవిత మాట్లాడుతూ.. ప్రస్తుత తరం విదేశీ నాగరికత ప్రభావానికి లోనవుతోందని, యువతను సన్మార్గంలో నడిపించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. ప్రపంచంలోనే అత్యున్నత కుటుంబ వ్యవస్థ, వైవాహిక సంప్రదాయాలు భారతదేశానికి ఉన్నప్పటికీ ప్రస్తుతం కుటుంబ విలువలు సవాళ్లను ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. ఈ సమస్యల పరిష్కారానికి సంఘటిత హిందూ సమాజం కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో గాయత్రీ పీఠాధిపతి జగద్గురు శ్రీశ్రీశ్రీ డాక్టర్ శ్రీకాంతేంద్ర స్వామిని,హిందూ సమ్మేళన ఆహ్వాన సమతి కమిటీ నాయకులను ఘనంగా సన్మానించారు. అంతకుముందు ఉదయం కాలనీవాసుల మధ్య విశ్వశాంతి హోమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సమ్మేళనం అధ్యక్షులు దొనెకొండ లక్ష్మణ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాచర్ల కిరణ్, సమన్వయకర్తలు మధుసూదన్ రెడ్డి, మల్లారెడ్డి, టీఎన్జీవోస్ కాలనీ అధ్యక్షులు పోరెడ్డి సుధాకర్ రెడ్డి, హిందూ సమ్మేళన విశ్వశాంతి సమితి ప్రధాన కార్యదర్శి రాచర్ల కిరణ్, కోశాధికారి హజారే శ్రీధర్ సింగ్, ప్రచార వితరణ కమిటీ. ఏ కృష్ణారెడ్డి అధ్యక్షుడు కొత్తపెల్లి రమేష్ నెంబర్ సమన్వయ కమిటీ. ఏ మధుసూదన్ రెడ్డి కన్వీనర్ బి మల్లారెడ్డి. కో కన్వీనర్ సిహెచ్ భిక్షపతి నల్లాల రాజిరెడ్డి. వేదిక నిర్వహణ కమిటీ. ఫోర్ రెడ్డి సుధాకర్ రెడ్డి అధ్యక్షులు కాలనీ శ్రీ పోశాల రమేష్ బాబు ప్రధాన కార్యదర్శి బోగెల్లి మధుకర్ రావు. దేవి సింగ్. భోజన కమిటీ. బి సంజీవరెడ్డి, రామకృష్ణ దేవేందర్ రావు, విజయేందర్ రెడ్డి, కాలనీ ఫౌండర్ పింగిలి అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో భక్తులు, కాలనీ మహిళా మణులు, కాలనీవాసులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మెదక్ లో ఘనంగా మహాకరుణ అహింసా సద్భావన ర్యాలీ






మెదక్,ఏప్రిల్19(హైద్రాబాద్ ఎస్టేట్): మెదక్ జిల్లా కేంద్రంలోని ఆదివారం రోజు బ్రహ్మర్షి పత్రీజీ దివ్యాసీశులతో పిఎంసి ర్యాలీనీ సాయి బాలాజీ గార్డెన్స్ లో ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా కార్యక్రమానికి హాజరైన పిఎం సి ధ్యాన గద్దర్ మాట్లాడుతూ జంతు వధ అన్నది మానవాళి యొక్క మహాపాపమని,జంతు మాంస భక్షణ అన్నదే సకల రోగాలకు మూలమన్నారు. సాధు అనే పద ప్రయోగంలోనే మృదుత్వం,శాంతి ఉన్నాయని ఉద్ఘాటించారు.కేవలం. అహింసా మార్గం ద్వారానే ఈప్రపంచం శాంతి యుత్త మవుతుందన్నారు.కార్యక్రమానికి హాజరైన మెదక్ మున్సిపల్ 10వ వార్డు కౌన్సిలర్ ఎండీ.షమియుద్దీన్ మాట్లాడుతూ ఈరోజు నుండి నేను పూర్తిగా శాఖహారీగా మారుతున్నట్లు ప్రకటించారు. అనంతరం ఆయనను శాలువా,పూల మాలలతో ఘనంగా సన్మానించారు.ఈకార్యక్రమంలో పిఎంసి కి చెందిన చౌదరి శోభారాణి, సంగారెడ్డి జిల్లా పిరమిడ్ మాస్టర్ సంగమేశ్వర,బొమ్మ బాలేశం,కోలాచల ప్రవీణ్ కుమార్,పొడిచన్ పల్లి మాస్టర్ అనసూయమ్మ,రామ్మోహన్, సంతోష్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హెల్త్ హబ్ గా హైదరాబాద్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా



హైదరాబాద్, ఏప్రిల్ 19: హైదరాబాద్ ను హెల్త్ హబ్ తీర్చిదిద్దడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా అన్నారు. బర్కత్ పుర లోని డాక్టర్ ఆనంద్ ఇంటర్నేషనల్ హేయిర్ ట్రాన్స్ ప్లాంట్, స్కిన్ సెంటర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొని ఆధునాతనమైన స్కిన్, హేయిర్ లేజర్ మిషన్లను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో ప్రభుత్వ, విశ్రాంత ఉద్యోగులకు ఇవ్వనున్న డిజిటల్ హెల్త్ కార్డుల ప్రక్రియ వేగవంతంగా కొనసాగుతోందని, మరో ఆరు నెలల్లో పూర్తి చేసే విధంగా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పైలట్ ప్రాజెక్టు కింద సంగారెడ్డిని ఎంపిక చేయడం జరిగిందని, మంచి ఫలితాలు వస్తున్నాయని దానిని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టి పూర్తి చేయనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. దేశంలో తెలంగాణను వైద్య రంగంలో ఆదర్శంగా తీసుకునే విధంగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రజలకు నాణ్యమైన మెరుగైన వైద్యాన్ని అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. వైద్యానికి అత్యంత అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో డాక్టర్ వి. ఆనంద్ కుమార్, డాక్టర్ సమత, దీపక్, శిల్ప, హరికుమార్, లాస్య, ఉమా, సమిత, ఆర్.కె.జైన్, శేషునారాయణ, టి.ఆనంద్, సతీష్ తదితరులు పాల్గొన్నారు

# అగ్ని భద్రతపై అవగాహన పెంపుకు భారీ స్పందన

## -నివాస సంక్షేమ సంఘాలతో అగ్నిమాపక శాఖ సమావేశం విజయవంతం

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఏప్రిల్ 19:-

జాతీయ అగ్నిమాపక సేవల వారం2026 సందర్భంగా తెలంగాణ అగ్నిమాపక, విపత్తు ప్రతిస్పందన, అత్యవసర సేవలు, పౌర రక్షణ శాఖ ఆధ్వర్యంలో నివాస సంక్షేమ సంఘాల కోసం అగ్ని భద్రత అవగాహన, పరస్పర చర్చా కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో శాఖ ప్రధాన అధికారి విక్రమ్ సింగ్ మాన్ పాల్గొని అగ్ని ప్రమాదాలకు దారితీసే ప్రాథమిక కారణాలను వివరించారు. ముఖ్యంగా ఎత్తైన భవనాలలో అంతర్గత అగ్నిమాపక వ్యవస్థలు సక్రమంగా పనిచేయాల్సిన అవసరాన్ని ఆయన ప్రస్తావించారు. అలాగే ప్రతిపాదిత అగ్నిమాపక సవరణ చట్టంపై అభిప్రాయాలు, విద్యుత్ వాహనాల నిల్వ మరియు విద్యుత్ నింపుదల సమస్యలు, క్రమం తప్పకుండా నమూనా విన్యాసాలు నిర్వహణ, స్వచ్ఛంద సేవకులకు శిక్షణ అవసరం, నిరంతర అగ్ని భద్రత పరిశీలనలు, అగ్నిమాపక అనుమతి పత్రాలను



సమయానికి పునరుద్ధరించుకోవాల్సిన అవసరాన్ని వివరించారు.ఈ కార్యక్రమంలో సుమారు 400 మంది సభ్యులు పాల్గొన్నారు. ఇటీవలి సంవత్సరాల్లో అగ్ని భద్రత అంశంపై నివాస సంక్షేమ సంఘాలు ఇంత పెద్ద సంఖ్యలో పాల్గొనడం ఇదే మొదటిసారి కావడం విశేషం. భవనాలలో అగ్ని భద్రతను మెరుగుపర్చేందుకు సంఘాలు తమ అభిప్రాయాలు, సూచనలు తెలియజేశాయి. ప్రజలు, అగ్నిమాపక శాఖ మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని పాల్గొన్న




వారు అభిప్రాయపడ్డారు.

ఈ సందర్భంగా సంఘాలు చేస్తున్న మంచి పనిని అభినందిస్తూ, అగ్ని భద్రత కోసం శాఖతో సమన్వయంగా పనిచేయాలని శాఖ ప్రధాన అధికారి పిలుపునిచ్చారు.కార్యక్రమంలో అగ్నిమాపక శాఖకు చెందిన ప్రత్యేక వాహనాలు, పరికరాలను ప్రదర్శనలో ఉంచారు. శాఖలోని ఇతర ఉన్నతాధికారులు, ప్రాంతీయ, జిల్లా అగ్నిమాపక అధికారులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రజా ఉద్యమాలకు ఆర్థిక బలం అందించాలి

## -: పగడాల యాదయ్య పిలుపు

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఏప్రిల్ 19:-

రంగారెడ్డి జిల్లా: ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న సిపిఎం పార్టీకి ప్రజలు ఆర్థికంగా, హార్దికంగా అండగా నిలవాలని సిపిఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య పిలుపునిచ్చారు.జిహెచ్ఎంసి ఆదిభట్ల సర్కిల్ పరిధిలోని తొర్రూర్ వార్డు, కమ్మగూడ ప్రాంతంలోని సుందరయ్య నగర్ కాలనీలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మాస్ ఫండ్ క్యాంపెయిన్ నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు ఇంటింటికీ తిరిగి విరాళాలు సేకరించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న పగడాల యాదయ్య మాట్లాడుతూ ప్రజా ఉద్యమాలకు ఆశయబలం మాత్రమే కాకుండా ఆర్థిక బలం కూడా అవసరమని అన్నారు. సమ సమాజ నిర్మాణం, శ్రామిక ప్రజల విముక్తి, కష్టజీవుల హక్కుల సాధన కోసం సిపిఎం పార్టీ నిరంతరం పోరాటం చేస్తోందని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర స్థాయి యువ కార్యకర్తల సమ్మేళనం, విస్తృత స్థాయి సమావేశాలు 2026 మే 9, 10, 11 తేదీలలో రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్లో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశాలకు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 3 వేల మంది యువ కార్యకర్తలు హాజరుకానున్నారని పేర్కొన్నారు.ఈ సమావేశాల విజయవంతం కోసం నిర్వహించిన మాస్ ఫండ్ క్యాంపెయిన్లో సుందరయ్య నగర్ కాలనీలో మొత్తం రూ.63,632 విరాళాలు సేకరించామని తెలిపారు. ప్రజల నుంచి పార్టీకి విశేష స్పందన లభిస్తోందని అన్నారు. భవిష్యత్తులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ఎదుర్కొనేందుకు యువతను రాజకీయ, సామాజిక రంగాల్లో చైతన్యవంతులను చేసి ప్రజా పోరాటాలకు సిద్ధం చేయాల్సిన అవసరం ఉందని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏర్పుల నరసింహ, జిల్లా కమిటీ సభ్యులు, తుర్క యాంజాల్ మున్సిపల్ కార్యదర్శి డి కిషన్, మున్సిపల్ కమిటీ సభ్యులు మండల సత్యనారాయణ, ఇల్లూరి భాస్కర్, సుందరయ్య నగర్ కాలనీ కన్వీనర్ పోడెండ్ల శ్రీనివాసులు, శాఖ కార్యదర్శులు కే శారద, ఐ కృష్ణ, సీనియర్ నాయకులు బి శంకరయ్య, బి మాల్యాద్రి, కే సత్యం, మాధవరెడ్డి, జాఫర్ భాయ్, పార్వతమ్మ, శంకర్ నాయక్, కే రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు



# మే 911 యువ కార్యకర్తల రాష్ట్ర స్థాయి సమావేశాలను విజయవంతం చేద్దాం: సిపిఎం పిలుపు

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఏప్రిల్ 19:-

భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ఆధ్వర్యంలో 2026 మే 9, 10, 11 తేదీలలో ఎల్బీనగర్లో నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర యువ కార్యకర్తల విస్తృత సమావేశాలను విజయవంతం చేయాలని సిపిఎం నాయకత్వం పిలుపునిచ్చింది.

ఈ సందర్భంగా వనస్థలిపురం ప్రశాంత్ నగర్లో సీనియర్ సిటిజన్స్ నాయకులు, కాలనీవాసులతో జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు చంద్రమోహన్ అధ్యక్షత వహించాడు. కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య హాజరై ఆయన మాట్లాడుతూ, ఎల్బీనగర్లో జరుగనున్న ఈ సమావేశాలకు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 3000 మంది యువ కార్యకర్తలు హాజరుకానున్నారని తెలిపారు. దేశంలో ప్రజాస్వామ్య విధానాలను పాటించాల్సిన కేంద్ర ప్రభుత్వం మతాల మధ్య విభేదాలు రేపుతూ, కులాల మధ్య తగాదాలను పెంచుతూ రాజకీయ లబ్ధి కోసం అల్లర్లకు దారి తీస్తోందని విమర్శించాడు.

భారత రాజ్యాంగ వ్యవస్థను బలహీనపరిచే విధానాలు అమలు చేస్తున్నారని, మతం పేరుతో నిరంకుశ పాలనను ముందుకు తెస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశాడు. కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా పన్నులను తగ్గించడం ద్వారా సాధారణ ప్రజలపై భారాన్ని మోపుతున్నారని పేర్కొన్నాడు. కొద్దిమంది శతకోటీశ్వరులకు లక్షల కోట్లు రాయితీలు ఇవ్వడం ద్వారా దేశ సంపదను కొద్ది మందికే కేంద్రీకరిస్తున్నారని విమర్శించాడు.

డీజిల్, పెట్రోల్, గ్యాస్ వంటి నిత్యావసర వస్తువులపై అధిక పన్నులు విధించడం వల్ల సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నాడు. కార్పొరేట్ ప్రయోజనాల కోసం దేశ ఆర్థిక వ్యవస్థను బలహీనపరిచే చర్యలు జరుగుతున్నాయని, యువత ఆశలు దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేశాడు.

దేశంలో నిరుద్యోగ సమస్య తీవ్ర స్థాయికి చేరుకుందని, కార్మిక వర్గం వేతనాల కుదింపుతో ఆధునిక బానిసత్వంలోకి నెట్టబడుతోందని పేర్కొన్నాడు. దేశ సంపదను కొల్లగొట్టే పెద్ద వ్యాపార వర్గాలతో అధికార బంధం బలపడుతోందని, అవినీతి విస్తరిస్తోందని విమర్శించాడు.



ప్రజల పక్షాన, దేశ ప్రయోజనాల కోసం సిపిఎం పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశాడు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు ఈ నరసింహ, ఎల్బీనగర్ సర్కిల్ కార్యదర్శి ఆలేటి ఎల్లయ్య, సరూర్నగర్ సర్కిల్ కార్యదర్శి సిహెచ్ వెంకన్న, హయత్నగర్ సర్కిల్ సభ్యుడు నరహరి, సరూర్నగర్ సర్కిల్ కమిటీ సభ్యుడు ఎం వీరయ్య, నాయకులు కేశవరావు, కృష్ణమూర్తి, బ్రహ్మాచారి, వెంకట్, భాస్కర్, బాలరాజు, ఎస్ఎఫ్ఐ నాయకుడు శివ తదితరులు పాల్గొన్నారు

# కవిత సమక్షంలో రాథోడ్ బాపూరావు జాగృతిలో చేరిక

## -కొత్త పార్టీకే ప్రజల ఆదరణ పెరుగుతుందని వ్యాఖ్యలు

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఏప్రిల్ 19:- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత బోథ్ మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావును కండువా కప్పి జాగృతిలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ, రాష్ట్రంలోని అనేక జిల్లాల నుంచి నాయకులు కొత్త పార్టీలో చేరడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. 2006లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో వారం రోజుల పాటు ఆరోగ్య శిబిరం నిర్వహించిన విషయాన్ని గుర్తుచేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో రాథోడ్ బాపూరావు ఉద్యోగాన్ని వదులుకుని చురుకుగా పనిచేశారని, ఆయన రెండు సార్లు ఎమ్మెల్యేగా సేవలందించారని పేర్కొన్నారు. జాగృతి ద్వారా బాపూరావు బీఆర్ఎస్‌లో చేరిన విషయాన్ని కూడా ప్రస్తావించారు. తెలంగాణలో ఉద్యమకారులు ఇప్పుడు కొత్త పార్టీ వైపు చూస్తున్నారని, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఆ పార్టీకి మంచి ఆదరణ లభిస్తుందని కవిత అభిప్రాయపడ్డారు. ఉద్యమ సమయంలో ఉన్న ఐక్యతతోనే ఇప్పుడు రాష్ట్ర అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. బూర్జువా పార్టీలను వదిలి కొత్త పార్టీలోకి రావాలని కోరారు. ఇదే వేదికపై సిరిసిల్ల నియోజకవర్గానికి చెందిన పలువురిని జాగృతిలోకి ఆహ్వానించారు.

రాథోడ్ బాపూరావు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే మంచి రోజులు వస్తాయని నమ్మి ఉద్యోగానికి రాజీనామా చేసి రాజకీయాల్లోకి వచ్చినట్లు తెలిపారు. ఆదిలాబాద్ జిల్లాలో కవిత నిర్వహించిన వైద్య శిబిరం తనకు ప్రేరణగా నిలిచిందని అన్నారు. కవిత ఇచ్చిన ధైర్యంతోనే రాజకీయాల్లోకి అడుగుపెట్టినట్లు చెప్పారు. రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచినా, మూడోసారి టిక్కెట్ ఇవ్వలేదని పేర్కొన్నారు. కవిత నాయకత్వంలో కొత్త




పార్టీలో చేరుతున్నట్లు బాపూరావు వెల్లడించారు. తెలంగాణకు మహిళా ముఖ్యమంత్రి కావాలనే ఆకాంక్ష వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలో చేరినా తగిన ప్రాధాన్యం లభించలేదని అన్నారు. కొత్త పార్టీ అధికారిక ప్రకటన తర్వాత ఇచ్చోడలో భారీ సభ నిర్వహించి కార్యకర్తలను పార్టీలో చేర్పిస్తామని తెలిపారు

# సీఎంఆర్ఎఫ్ సహాయం రూ.60 వేల చెక్కు అందజేత

## -బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి భరోసా

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఏప్రిల్ 19:- మహేశ్వరం నియోజకవర్గంలో సీఎంఆర్ఎఫ్ (ముఖ్యమంత్రి సహాయ నిధి) ద్వారా మరో కుటుంబానికి ఆర్థిక సహాయం అందింది. జిహెచ్ఎంసి పరిధిలోని జలపల్లి డివిజన్, శ్రీరామ్ నగర్ కాలనీకి చెందిన రుమాల్ రమాదేవి భర్త బాబు అనారోగ్యంతో బాధపడుతూ సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకున్నారు.

ఈ దరఖాస్తును పరిశీలించిన ప్రభుత్వం, కుటుంబ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రూ. 60,000 ఆర్థిక సహాయాన్ని మంజూరు చేసింది. ఈ మేరకు మంజూరైన చెక్కును మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అనారోగ్యంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులతో చికిత్స ఆగిపోకుండా సీఎంఆర్ఎఫ్ ద్వారా సహాయం అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. రుమాల్ బాబు కుటుంబ సభ్యులను పరామర్శిస్తూ ధైర్యం చెప్పారు. భవిష్యత్తులో కూడా అవసరమైన సహాయం అందిస్తామని భరోసా కల్పించారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా చర్యలు తీసుకుంటున్నామని, ఎవరైనా అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటే సీఎంఆర్ఎఫ్‌ను



వినియోగించుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ సెక్రటరీ సామ మహేందర్ రెడ్డి, నాయకులు కొంగరి సుభాష్, ఉస్కెమూరి నిరంజన్, గుండు నర్సింగ్, కాట్రగడ్డ వాసు బాబు తదితరులు పాల్గొన్నారు.

# హిందువులంతా హిందూ ధర్మాన్ని కాపాడాలి

### : బ్యాతోల్ తిమ్మాయిపల్లి గీతా ఆశ్రమము శాంతానందా స్వామీజీ

మెదక్,ఏప్రిల్19(హైద్రాబాద్ ఎస్టేట్): హిందువులు సంఘటమై హిందూ ధర్మాన్ని కాపాడుకోవాలని బ్యా తోల్. తిమ్మాయపల్లి గీఆశ్రమం శాంతానంద స్వామీజీ. ఆర్ఎస్ఎస్ మెదక్ జిల్లా కార్యవాహ,ఓంకార్‌మహిళ ఉపన్యాసకురాలు గంగాభవాని అన్నారు. ఆదివారం నాడు మండల కేంద్రమైన పాపన్నపేటలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో హిందూ సమ్మేళనం నిర్వహించారు. ఈ సమ్మేళనానికి మండల పరిధిలోని పలు గ్రామాల నుండి భారీ ఎత్తున ప్రజలు తరలివచ్చారు. ఈబహిరంగ సభ వేదికపై వివిధ పాఠశాల విద్యార్థులు సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. సమావేశానికి ముందు భూమాత,గోమాతగంగా మాత,తులసిమాత, గీతామాత,పూజ నిర్వహించారు. అనంతరం పలువురు వక్తలు ప్రసంగిస్తూ హిందూ సమాజాన్ని సంఘటితం చేయడం, సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించడం,సమాజంలో ఐక్యతను పెంపొందించడమే కాకుండా యువతలో దేశభక్తి పెంపొందించడమే హిందూ ధర్మం ముఖ్య లక్ష్యమన్నారు.

ధర్మం,సంస్కృతి,సమాజ నిర్మాణం వంటి అంశాలపై ప్రజలకు మార్గదర్శకంగా నిలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో హిందూ సమ్మేళన కార్య నిర్వహణ అధ్యక్షులు దుర్గేష్,విభాగ్ కార్యవాహ నాగ భూషణం,సంఘం నాయకులు. తోట రవి,సాలె దుర్గేష్,జిన్నా గోపాల్, మనోజ్,వివిధ గ్రామాల సర్పంచులు,పలు పార్టీల నాయకులు,మహిళలు యువకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# ప్రతి కుటుంబానికి అండగా ఉంటా

### కొలను గుడ ఉపసర్పంచ్ బండ వేణు

### ఆధార్ల రాజు కుటుంబానికి ఆర్థిక సహాయం

### 5,000 అందజేసిన కొలను గూడ ఉపసర్పంచ్

హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ మహేశ్వరం ప్రతినిధి

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గము కందుకూర్ మండల కేంద్రంలోని ..... కొలను గూడ గ్రామంలో ఆధర్ల అంజయ్య కుమారుడు ఆధర్ల రాజు అనారోగ్య కారణాలవల్ల అకాల మరణం జరిగింది. ఉప సర్పంచ్ బండ వేణు, వెంటనే స్పందించి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది అలాగే ఎలాంటి సమస్య ఉన్న నేను ఉన్నాను అంటూ కుటుంబ సభ్యులకు భరోసా అనే ఇవ్వడం జరిగింది గ్రామంలో ఎవరికీ ఎలాంటి సమస్యలు వచ్చినా.. నా దృష్టికి వచ్చినట్లయితే వెంటనే వారి కుటుంబాలకు నా వంతు సహకారం అందజేస్తానని.. కొలను గూడ గ్రామ ఉప సర్పంచ్ బండ వేణు కుమార్ తెలియజేశారు.





# పెరిక బాలికల వసతి గృహం శంకుస్థాపన మహోత్సవంలో పాల్గొన్న

## - కొప్పుల నర్సింహ్మా రెడ్డి..!



హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ ప్రతినిధి ఎల్బీనగర్

ఎల్.బి నగర్ నియోజకవర్గంలోని కొత్తపేటలో ప్రైవేటు కన్వెన్షన్ హాల్లో తెలంగాణ రాష్ట్ర పెరిక సంక్షేమ సంఘం వారి ఆధ్వర్యంలో బాలికల వసతి గృహం శంకుస్థాపన మహోత్సవ కార్యక్రమంలో మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ ఈటెల రాజేందర్ గారు, తెలంగాణ రాష్ట్ర శాసనసభ డిప్యూటీ ఫ్లో లీడర్, అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ గారు,ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి గారితో పాటు కలిసి మాజీ జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్,కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి గారు శంకుస్థాపన మహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు..

ఈ సందర్భంగా నరసింహారెడ్డి గారు మాట్లాడుతూ..

ఎల్బీనగర్ నియోజకవర్గం, మన్సూరాబాద్ డివిజన్ సరస్వతి నగర్ కాలనీలో ఉన్న సంక్షేమ సంఘ స్థలంలో శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించుకొని అనంతరం శిలాఫలకం ప్రారంభోత్సవ నీ కొత్తపేటలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసుకొని ఘనంగా ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహించిన పరిక సంక్షేమ సంఘ సభ్యులందరికీ హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, ఈ కార్యక్రమంలో నన్ను పాలుపంచుకునేందుకు ఆహ్వానించినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు... ఈ కార్యక్రమంలో పెరిక సంక్షేమ సంఘ రాష్ట్ర నాయకులు భాస్కర్, విజయకుమార్, పెరిక సంఘం రాష్ట్ర నాయకులు మరియు బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మోత్కూరు మున్సిపాలిటీ బిక్కేర్ వాగులోకి కాళేశ్వరం నీళ్లు

యాదాద్రి జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం. మోత్కూరు మున్సిపాలిటీ బిక్కేర్ వాగులోకి కాళేశ్వరం నీళ్లు
ఎక్కడ కాళేశ్వరం ఎక్కడ మోత్కూరు
ఈరోజు ఏప్రిల్ ఎండాకాలమైనా
రైతులకు నీరు లేక అవస్థ పడుతుంటే
కాళేశ్వరం నీళ్లు వస్తున్నాయి అంటే
తెలంగాణ ప్రజలు తెలంగాణ రైతులు కేసీఆర్ గారు లేకుంటే ఈరోజు నీలో వచ్చేవి కావు
కాళేశ్వరం కూలిపోయింది అన్న
కాంగ్రెస్ పార్టీ నాయకులు
ఈ వీడియో చూడండి
మనం మోత్కూర్ వాగులోకి కాళేశ్వరం నీళ్లు
తెలంగాణ ప్రజల బాధ తెలిసిన నాయకుడు కేసీఆర్ గారు
తెలంగాణ ప్రజలే తన ప్రాణం
కెసిఆర్ గారు లేకుంటే తెలంగాణ వచ్చేదా కాదు
జై తెలంగాణ జై కేసీఆర్
తుంగతుర్తి తొలి శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ అన్న గారి నాయకత్వం వర్ధిల్లాలి
కెసిఆర్ గారి కేటీఆర్ గారి కిషోర్ అన్న గారి వీరాభిమాని
బందెల శ్రీను

